భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

29, సెప్టెంబర్ 2025, సోమవారం | భారత్ సమాచార్

# సాఫ్ట్‌వేర్ నుంచి డీఎస్పీగా ఎంపిక



**భారత్ సమాచార్, నల్గొండ జిల్లా:** హాలియా మండలంలోని రామడుగు గ్రామానికి చెందిన బుసిరెడ్డి శంతన్ కుమార్ రెడ్డి గ్రూప్-1 పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో 30వ ర్యాంకు సాధించి డీఎస్పీగా ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. పాఠశాల స్థాయి నుంచి తరగతిలో మొదటి ర్యాంకు సాధించే శంతన్ కుమార్ రెడ్డి పదో తరగతిలో 98%, ఇంటర్మీడియట్‌లో 99%, బీటెక్ లో 88% మార్కులు సాధించారు. బీటెక్ తర్వాత ఢిల్లీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసి సివిల్ సర్వీసెస్ కోచింగ్ తీసుకున్నారు. డీఎస్పీగా ఎంపికైన శంతన్ కుమార్ రెడ్డిపై రామడుగు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శంతన్ కుమార్ రెడ్డికి పలువురు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

### మరిన్ని కథనాలు:

ఆమె పరీక్ష వ్రాస్తే.. ఉద్యోగం తప్పనిసరి...